కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 26 ఆగష్టు 2024
తెలంగాణరాష్ట్రప్రభుత్వగుర్తింపుపొందినమీడియాసంస్థ

# మండల్ స్ఫూర్తి బీసీల ఐక్యతకు నాంది పలుకాలి



3

# అడుగడుగునా పువ్వుల వాన

- మధిరలో నందినమ్మకు అపూర్వ స్వాగతం..
- మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**
ఆదివారం మధిరలో పర్యటించి తలైవి నందిని విక్రమార్కకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు.. అడుగుఅడుగునా పూలు వర్షం కురిపిస్తూ జై భట్టి జై తలైవి నందినమ్మ నినాదాలతో దద్దరిల్లిన బంజారా కాలనీ మార్మోగిపోయింది. మధిర పట్టణం బంజర కాలనీలో నిన్న రాత్రి బిఆర్ఎస్, వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మల్లునందిని విక్రమార్క మిగతా 2లో..





ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్లో

## గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ దంపతులు...

- 42.2 కిలోమీటర్లలో భర్త, 21.1 కిలోమీర్లలో గోల్డ్ మెడల్

2



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ

3

## సమాజంలో అశాస్త్రీయ భావనల్ని తొలగించాలి



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సమాజంలో పేరుకుపోయిన అశాస్త్రీయ భావనల్ని తొల గించేందుకు, శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు, కోశాధికారి ఆర్.వీరప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కాలేజీలో టి.శివన్నారా యణ, వి.సునంద, ఆర్.శ్రీరాములు అధ్యక్షతన జరిగిన జిల్లా 5వ మహాసభలో వారు మాట్లాడారు. శాస్త్రీయ మిగతా 2లో..

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

4



# అడుగడుగునా పువ్వుల వాన





(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని వచ్చిన వారందరికీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని,అర్హులైన పేదల అందరికీ ప్రభుత్వం పథకాలను అందజేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలకు అండగానే ఉంటుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి తమ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సమాజంలో అశాస్త్రీయ భావనల్ని తొలగించాలి

(మొదటిపేజీ తరువాయి..)

దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలన్నారు. నేటి సమాజంలో అశాస్త్రీయ భావనలు పెరిగిపోతున్న నేపథ్యంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు జెవివి కృషి చేస్తోందన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రతి ఏటా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు పెట్రేగిన సమయంలో జెవివి కార్యకర్తలు ఆయా సందర్భాల్లో వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో జెవివి జిల్లా కమిటీ విస్తృత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సభలో రాష్ట్ర బాధ్యులు అలవాల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు తదితరులు మాట్లాడుతూ రాబోయే కాలంలో జిల్లాలో చేపట్టబోయే కార్యకలాపాలపై జిల్లా కమిటీకి దిశ నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికను ప్రతినిధులు ఆమోదించారు. మహసభలో విద్యపై, పర్యావరణ పరిరక్షణపై తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. అనంతరం ప్రతినిధులు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.మోహన్, కె.రామారావు జెవివి 5వ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు, కోశాధికారి గా టి.శివన్నారాయణ ఎన్నికయ్యారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకుల లక్ష్మీనారాయణ, ఎం.సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా తాతా రాఘవయ్య, వి.సునంద, నారాయణ, కోమటి లింగమూర్తి, ఎస్‌వి రవేష్, పి.రావుకృష్ణ, జిల్లా కార్యదర్శులుగా సిహెచ్ భాస్కర్‌రెడ్డి, కె.వెంకటేష్, డాన్‌బాస్కో, బి.ప్రవీణ్, రాజయ్య, వి.సుజాత ఎన్నికయ్యారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్‌గా ఏ.నాగేంద్రం, విద్య సభ్ కమిటీకి ఇ.వెంకటేశ్వర్లు, ఆరోగ్య కమిటీకి డాక్టర్ సి.భారవి, సమత కమిటీకి కె.రాములమ్మ, కల్చరల్‌కు పి.సీతారామారావుకు, చెకుముకికి ఎల్‌వి రెడ్డి, మీడియా కమిటీకి నామా పురుషోత్తం, లీగల్‌కు ఎస్‌విఆర్ పురుషోత్తపురావు కన్వీనర్లుగా ఎన్నికయ్యారు.

## ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్లో గోల్డ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ దంపతులు

- **42.2 కిలోమీటర్లలో భర్త, 21.1 కిలోమీర్లలో గోల్డ్ మెడల్**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్లో ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన రేగళ్ల గోపీ, బీరెల్లి లక్ష్మీ దంపతులు గోల్డ్ మెడల్ సాధించారు. గోపీ 42.2 కిలోమీటర్ల పరుగు పందెంలో 4.17 నిముషాల్లో విజయం సాధించగా, లక్ష్మీ 21.1 కిలోమీటర్ల రేంజ్లో 2.38 నిముషాల సమయంలో గమ్యం చేరుకుని విజయం సాధించారు. దంపతులిద్దరూ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. వీరు గతంలో ఎన్నో మరథాన్లలో పాల్గొని విజయం సాధించారు. గోపీ గన్మెన్గా పని చేస్తుండగా, లక్ష్మీ తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో రిసెప్షనిస్టా పని చేస్తుంది. ఈ పోటీల్లో పలు రాష్ట్రాల నుంచి ఎంతోమంది క్రీడాకారులు పాల్గొనగా మద్దుల పల్లి గ్రామానికి చెందిన గోపీ దంపతులు గోల్డ్ మెడల్ సాధించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీరి విజయం పట్ల గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, సప్పిడి ప్రభాకర్, అంబటి ఈశ్వర్, నల్లపునేని రమణయ్య, నల్లపునేని భాస్కరరావు తదితరులు అభినందించారు.

# ఘనంగా టీపీసీసీ సభ్యులు జావేద్ పుట్టిన రోజు వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ గారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఖమ్మం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కెక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఆదివారం ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ పుట్టిన సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రఘునాథ పాలెం మండల ముఖ్య నాయకులు పాల్గొని బల్లేపల్లి లోని అనాథ శరణాలయంలో కేక్ కట్ చేసి బ్రెడ్, పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్



నాయకులు ఈ కార్యక్రమంలో 8 వ డివిజన్ కార్పొరేటర్ లాకావాత్ సైదులు, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మారం కరుణాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపా అధ్యక్షులు కొంటేముక్కుల



నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం బాబు, పేరం యశ్వంత్ వర్ధన్, మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్, నూనావత్ హరిసింగ్,కాలువ నర్సింహారావు, భూక్యా రమేష్,యడవల్లి వీరయ్య



గౌడ్, ఈదర నరేష్, చలమల రామారావు, రాయల మోహన్ రావు,ఆలస్యం సూరయ్య, బిక్షం, కృష్ణప్రసాద్,షేక్ ఘనీ పాషా, కొర్ర కృష్ణ, కొర్ర రమణ, మంగిలాల్, నాగరాజు, తది తరులు పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ...



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** మండలంలోని ఏదులాపురం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. ఏదులాపురం గ్రామానికి చెందిన పసుపులేటి శేఖర్ కు మంజూరైన 37 వేల రూపాయలు, పొన్నం లక్ష్మికి మంజూరైన 11 వేల రూపాయలు, పొన్నెకంటి నవ్యకు మంజూరైన 13,500 రూపాయలు,గుండేటి ప్రియాంకకు మంజూరైన 30 వేల రూపాయలు,బి.పుల్లయ్యకు మంజూరైన 24 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు సుదర్శన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు, కర్షకులకు అండగా ఉండటమే సీపీఎం లక్ష్యమన్నారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుతో ఏదులాపురం గ్రామంలో సుమారు ఒక కోటి, ముప్పై లక్షల రూపాయల చెక్కులు అందజేయడం గర్వకారణంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుండిగల వెంకటేశ్వర్లు, దుండిగల నాగయ్య, దిగుట్ల బ్రహ్మం, డివైఎఫ్ఐ నాయకులు పొన్నెకంటి అనీష్,అరేంపుల నరేష్,మధు రెడ్డి, పవన్ రెడ్డి, తమ్మినబోయిన యాదగిరి, సాయి, రవి, ఆంజనేయులు, ఉదయ్, మధుసూదన్ రెడ్డి, ఆనందరావు, వీరభద్రం, ఉప్పల్లి, అజయ్, రేవంత్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## సమతా హై స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల పట్టణంలోని సమత హైస్కూల్ లో కృష్ణా ష్టమి వేడుకలను విద్యార్థులంతా కలిసి ఘనంగా వైభవంగా జరుపుకున్నారు.శనివారం రోజు విద్యార్థిని విద్యార్థులు చక్కగా బాల కృష్ణుని, గోపికల, వేషధారణలలో అలంకరణ చేసుకొని వచ్చారు .పూజా కార్యక్రమాలు చేసిన తర్వాత, చిన్ని కృష్ణులతో ఉట్టి కొట్టించారు.దశావతారంలో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణుని గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు రంగారావు, ఉపాధ్యాయురాళ్లు,సునీత,అలివేలు,రామాదేవి, రాజేశ్వరి,శరణ్య,మనీషా మౌనిక , విద్యార్థులు ,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ





**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఆదివారం నాగులవంచ గ్రామంలో అంబటి వెంకటేశ్వరరావు నివాసంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క చేతులమీదుగా దివ్యాంగులకు సొంత ఖర్చులతో.. ట్రై సైకిళ్లు అందజేశారు అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పేదలకు వైద్యం నిమిత్తం ఆసుపత్రుల్లో మరియు పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం జరిగిం దన్నారు ఈరోజు దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎంపీపీకోపూరి పూర్ణయ్య, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్, నారపోగు కొండల్ రావు, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా, సేవాదళ్ అధ్యక్షులు పర్సగాని సతీష్, ఆత్మకూరి రవి, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్, వంగూరి రమేష్, పర్సగాని వెంకట్రాములు , కంచం కోటేశ్వరావు, కొంపల్లి శేషు,ఆలస్యం బసవయ్య,కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, వెచ్చ మంగయ్య,ఏసు గోపయ్య , కంభం నాగయ్య , వెల్లంపల్లి సతీష్ , కాసాని బాల కుమార్, గురజాల జయకుమార్, ఎల్లంపల్లి అప్పారావు, నెల్లూరు రమేష్,వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మండల్ స్ఫూర్తి బీసీల ఐక్యతకు నాంది పలుకాలి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బీసీల సాధికారతకు బీసీల రిజర్వేషన్ సాధనకు కృషిచేసిన బిపి మండల్ స్ఫూర్తి ఇకనైనా బీసీల ఐక్యతకు నాంది పలకాలని వీరనారీ మణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు రిటైర్డ్ సిఐ పుల్లూరు నాగయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్. నజిమా, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వీర నారిమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి అధ్యక్షతన జరిగిన బీపీ మండల్ జయంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న బీసీల సాధికారత తోనే సామాజిక సాధికారత సాధ్యమన్నారు. బీసీల సాధికారత , బీసీల రిజర్వేషన్ కోసం బీపీ మండల్ తన జీవితాన్ని అంకితం చేశారని , ఆయన స్ఫూర్తితో బీసీలు సామాజిక సాధికారత కోసం ఐక్యత దిశగా రాజ్యాధికారం కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , జిల్లా కార్యదర్శి జాన్ బీ , జిల్లా సహాయ కార్యదర్శి త్రివేణి , ఉపాధ్యక్షురాలు జ్యోతి , నాయకులు భవాని ,నాగమణి, లలిత ,కల్పన, పార్వతి , సుశీల, ఉష , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎం.హనుమంతరావు రవీందర్ నాయక్ , పి. నాగేశ్వరావు, వీరన్న, శ్రీనివాస్ , మురళి, మోహన్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు..



### మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని, బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భువిపై శ్రీకృష్ణ భగవానుడు అవతరించిన పర్వదినం శ్రీకృష్ణ జన్మాష్టమి అని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర రోజున యువతి యువకులు ఉట్ల పండుగను ఆనందంగా జరుపుకుంటారని కూడా తెలిపారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా, ప్రతి ఒక్కరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి, సుఖ సంతోషాలు నింపాలని, ఆయురారోగ్యాలతో నిండిన జీవితం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక సూర్యతేజ కన్వెన్షన్ లో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కర్యశాల కార్యక్రమానికి హాజరైన ఖమ్మం పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోదరావు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: విశ్వహిందూ పరిషత్ స్థాపన జరిగి అరవై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా షష్ట్యాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి . వీటిలో భాగంగా ఖమ్మంలో శ్రీశ్రీ జలాంజనేయస్వామి దేవాలయం లో శ్రీ భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగింది . ఖమ్మం నగరంలోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి శ్రీ గడదేశి వెంకటేశ్వర్లు పాల్గొని సమాజంలో శాంతియుత జీవనం కోసం విద్యార్థులకు భగవద్గీత యొక్క సారాంశాన్ని భగవద్గీత శ్లోకాలను బాధ్యతగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పించాలని సూచించారు . భగవద్గీత యొక్క సందేశాన్ని విద్యార్థులు అవగాహన చేసుకొని క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవాటు చేసుకుంటారని అన్నారు . దేశంలో విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాల అయిన సందర్భంగా దేశంలో అన్నిచోట్ల షష్ట్యాబ్ది ఉత్సవాలు జరుగుత ఎన్నాయని ఈ సందర్భంగా పరిషత్ ఇన్ని సంవత్సరాలుగా మన సనాతన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షణ కు కృషి చేస్తూ ఉందని అన్నారు . ప్రస్తుతం హిందువులకు అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయని వాటిని ఎదుర్కొని హిందూ ధర్మ పరిరక్షణకు హిందువులంతా ఏకం కావాలని అన్నారు . దేశంలో అనేక సంవత్సరాల పైగా మన అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం విశ్వహిందూ పరిషత్ కృషి చేసిందన్నారు . హిందువుల యొక్క చిరకాల వాంఛను నెరవేర్చుటకు బాధ్యతగా పనిచేసిందని అన్నారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బోనాల రామకృష్ణ , కార్యదర్శి బొడ్డు కృష్ణ , కోశాధికారి పసుమర్తి రవి, మహిళా అధ్యక్షురాలు కనగంటి నాగమణి, వీరితో పాటు విశ్వ హిందూ పరిషత్ పురుష కార్యకర్తలు మరియు మహిళా కార్యకర్తలు, దుర్గా వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు, రేపు సోషల్ మీడియా రాష్ట్ర స్థాయి తరగతులు :

## సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ వై విక్రమ్




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి: ఈనెల 26, 27 తేదీల్లో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవనంలో జరిగే రాష్ట్ర సోషల్ స్థాయి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వై విక్రమ్ తెలిపారు. మతోన్మాద ప్రమాదం సోషల్ మీడియాపై జరుగుతున్న ట్రోల్స్, దాడులు – కౌంటర్, ఫేక్ న్యూస్– ఫ్యాక్ట్ చెకింగ్, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు – సోషల్ మీడియా ప్రాధాన్యత, లోకల్ బాడీ ఎన్నికలు, (వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ అప్డేట్స్), ఏ.ఐ., ట్విట్టర్ క్యాంపెయిన్స్,నెట్వర్క్ నిర్మాణం-కర్తవ్యాలు తదితర అంశాలపై క్లాస్‌లు జరుగుతాయి అని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర నాయకులు ఎండి అబ్బాస్, బండారు రవికుమార్, జగదీష్, ప్రవీణ్, పిట్టల రవి, సుందర్ పాల్గొని అంశాలపై బోధిస్తారని ఆయన తెలియజేశారు. కావున సోషల్ మీడియా కేడర్ అందరూ 27వ తారీకు ఉదయం 9 గంటలకల్లా ఖమ్మం చేరుకోవాలని ఆయన కోరారు.

# గార్లలో ఘనంగా బైండ్ల కులస్తుల ముత్యాలమ్మ తల్లికి బోనాలు...



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి : శ్రావణమాసంలో ఆనవాయితీగా బైండ్ల కులస్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు, గార్ల మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ లో నివాసం ఉంటున్న బైండ్ల కులస్తులు ప్రతి సంవత్సరం లాగానే శ్రావణమాసంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై ప్రసరించాలని ప్రజలంతా భోగ భాగ్యాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బైండ్ల కుల సంఘం పెద్దలు గంగుల చిన్న వెంకటేశ్వర్లు, గంగుల నర్సయ్య, కులస్తులు వల్లపుదాసు ఉప్పలయ్య, వల్లపుదాసు వెంకటేశ్వర్లు గంగుల సురేష్ తిమ్మిడి వంశీ కందుకూరి లక్ష్మణ్, గంగుల అశోక్, గంగుల భద్రయ్య గంగుల వెంకన్న మహిళలు జ్యోతి సునీత ఊర్మిళ స్వరూప వసంత చిన్నారులు తదితరులు పాల్గొన్నారు..



## పసుమర్తి శ్రీనివాసరావు పై కఠిన చర్యలు తీసుకోవాలి...

- బాధితుడు చల్లా మణి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: తన భార్యకు వారసత్వంగా ఇచ్చిన ఇంటి స్థలమును రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ అక్రమంగా ఆక్రమించుకుని నాలుగు అంతస్తుల బిల్డింగు కడుతున్న పసుమర్తి శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చల్లా మణి విలేకరుల ముందు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చల్లా మణి మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో ఇంటి నెంబర్ 10-2-5 లో గల సుమారు 200 గజాల ఇంటి స్థలాన్ని మామ జన్ను మహంతి స్వామిరావు మరణించక ముందు తన భార్య స్వప్నకు వారసత్వంగా ఇచ్చిన స్థలాన్ని జన్ను మహంతి వెంకటేశ్వరమ్మ, జయంత్, సూర్యనారాయణ, పసుమర్తి శ్రీనివాస్ లు కలిసి అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, కేసు నమోదైనా అట్టి స్థలంలో నాలుగు అంతస్తుల బిల్డింగ్ కడుతూనే ఉన్నారని ఆరోపించాడు. జిల్లా అధికారులే తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమవారం పర్యటించను న్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలో ఉదయం 10.30 గంటలకు పాల్వంచ ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో కౌన్సిలర్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 02.45 గంటలకు ఖమ్మం నగరంలోని అల్లీపురం కొత్తగూడెంలో శీతల రామసంగం కుటుంబాన్ని, సహకారనగర్ లో కిలారు రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ చేస్తారన్నారు. అనంతరం రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు. పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను , అభిమానులను కోరారు.

# కేజీబీవీ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 30న చలో హైదరాబాద్

- ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి రామయ్య



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు రఘునాథ పాలెం కేజీబీవీ స్కూల్లో జరిగిన జనరల్ బాడీ ఆయన మాట్లాడుతూ కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ ను అందరిని పర్మనెంట్ చేయాలని, జీతాలు పెంచాలని రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలు చేయాలని, రిటైర్ అయిన వారికి ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని, ఖాళీల సంఖ్య భర్తీ చేయాలని. తదితర డిమాండ్ల పైన ఈ నెల 30వ తేదీన హైదరాబాదులోని ఎస్పిడి కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పైన వాటి పరిష్కారం కోసం దృష్టి సారించాలని ప్రజా ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. 15 కేజీబీవీ లో పనిచేసి 61 సంవత్సరాలు నిండిన కారణంగా వందలాదిమంది వర్కర్స్ ని ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా ఇంటికి పంపించారని ఇది చాలా దుర్మార్గమైన విషయం అని ఆయన అన్నారు రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షలు ఇవ్వాలని ఆ పోస్టుల వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు ఆవుల అశోక్ నాగలక్ష్మి శిరీష శిరీష నాగలక్ష్మి సంధ్య శ్రీను అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వయనాడు వరద బాధితులకు సిపిఎం ఆధ్వర్యంలో సహాయ నిధి సేకరణ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఇటీవల కేరళ రాష్ట్రం వయనాడు లో వరదలు సంబంధించి కొండ చర్యలు విరిగిపడి వందలాదిమంది మరణించక వేల మంది నిరాశ్రయులయ్యారు ఆ కుటుంబాలకు చేయూతను అందించేందుకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లక్ష్మీనగరంలో ఆర్థిక సహాయం నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించారు కేరళలో వయనాడు పరిస్థితులను వివరించి వ్యాపారులను సహాయం చేయమని కోరగా వ్యాపారులు పెద్ద మనసుతో తమకు తోచిన విరాళాలను అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో భారీ వరదలు కారణంగా వయనాడు లో కొండలు విరిగి అనేకమంది పేద ప్రజలు మరణించడం జరిగిందని ఆ వరద బాధితులకు సహాయ నిధి అందజేసి సహకరించిన లక్ష్మీ నగరం వ్యాపారస్తుల కు చిరు వ్యాపారస్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, లక్ష్మీనగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సరియం రాజమ్మ, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, మహమ్మద్ బేగ్, మాజీ ఉపసర్పంచ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి, జి తాతారావు, మద్ది శ్రీనివాస్ రెడ్డి, డింగి గురుమూర్తి, శీరపు శివ కాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## షరతులు లేకుండా మున్నూరు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరి చేయాలి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఏజెన్సీ ప్రాంత మున్నూరు కాపులకు రెవిన్యూ అధికారులు ఎటువంటి షరతులు లేకుండా ఇబ్బందులు గురి చేయకుండా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపుమేరకు మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దుమ్ముగూడెం గ్రామంలో మహాత్మ గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల ఉపాధ్యక్షులు ప్రతి వాడ జగదీష్, మండల కమిటీ సభ్యులు కొండపల్లి నరేంద్ర, కాపు సంఘం సభ్యులు బైరెడ్డి సతీష్, కెల్లా శేఖర్, అల్లాడి వెంకటేశ్వరరావు, లంక ప్రసాద్, కెల్లా శ్రీరాములు, పిల్ల సాయిబాబు, యాసాల ముత్యాలరావు, బైరెడ్డి అరవింద్, బండి సత్యనారాయణ, పిల్లా శివ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# గార్ల మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య







**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల మండల కేంద్రంలోని పుట్టకోట బజారుకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ ముదిరాజ్ సంఘం మండల నాయకులు పందుల నారాయణ సతీమణి కీర్తిశేషులు పందుల సీతమ్మ ఇటీవల కాలంలో ఉన్నారు కాలంలో ఆకాల మృతి చెందారు, ఆదివారం కీర్తిశేషులు సీతమ్మ దశదిన కార్యక్రమాల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధర్యంతో ఉండాలని కోరారు అనంతరం మర్రిగూడెం గ్రామపంచాయతీ లోని కిరాణా షాప్ వ్యాపారి కీర్తిశేషులు జాటోత్ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందడంతో మరుగునలోని వారి స్వగృహానికి వెళ్లి కీర్తిశేషులు జాటోత్ కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియకుల రామారావు, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, ఎద్దు లక్ష్మయ్య, కట్ట శ్రీనివాస్, చిలుక బాబు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మండల రాము గౌడ్, మన్నెపల్లి వెంకయ్య, చాంద్మల్, కీసర మోహన్ రెడ్డి, కోల కుమార్ గౌడ్, బానోత్ మల్లి బాబు, లాయర్ భూక్య హరినాయక్ భూక్య రామ్ సింగ్ ఫాల్తీయ కిషన్, భూక్య అశోక్ బానోత్ బొజ్జ నాయక్ తదితరులు పాల్గొన్నారు..